ఆంధ్రభూమి వివిధ వాఙ్మయ సంపుటి

ఆదివారం 18-7-1965

కథాగాన ప్రకాశిక

(క్రిందటివారంతరువాయి)

(9)

కథాగానము — పురాణములు

స్తామము ఋక్కుల యొక్క యోగముతో ఎట్లు దేవతా ప్రీతి జనకమయ్యెనో అట్లే గానము కథా యోగముతో సర్వ మానవ ప్రియజనకమయ్యెను। కథాగానము యజ్ఞము। ఇందు సంభాషణములు యజుస్సులు। పద్య భాగము ఋక్కు। గానముతో కూడిన ఛందస్సు సామ అనబడును. ఇట్లు మహిమా స్పదమైన కథాగానమునకు సంగీతము. యతగానము అనియును పేర్లున్నవి। సంగీతము దీనియందుండును కనుక సంగీతకము॥ తూర్యములనగా ధ్వనులు, త్రికము అనగా మూడింటి ఐక్య రూపము। గాననృత్యవాద్యములు అను మూడు ధ్వనుల యొక్క సమష్టి రూపమే తౌర్యత్రికము అని వ్యవహరింపము. ఎక్కువ మందిచే కథా పాత్రలను గూర్చిన గేయములు గానము చేయబడుచు సంభాషణములు వెలయుచో యతగాన మనియు కథాగాన మనుక పేరు। సంభాషణములు లేక గానము అనేకమంది చేయుచో బృంద గానమనివినిచు కొనును।

కథాగాన పరమ్పరకు కథ శరీరము। రసము ప్రాణము। దశ విధములగు వర్ణనములు ఇంద్రియములు ధ్వన్యాదులు అలంకారములు, ఔచిత్యము గుణము, వృత్తములు గమనములు, ధర్మము వస్త్రం శబ్దాలంకారములు మంజుమంజీరములు, ఉత్తమ జాలువా నాయక జీవిత ప్రస్తావము సుఖమయ సంపారము, పప్పస్వరములు శాతువులు, సంభాషణములు నిత్యభూషణములు, వాద్యములు వెలికత్తెలు, నృత్యము విహారముగా సర్వ జనానంద రూపిణియై ఆ దివ్యకథాగాన పరమ్పరవ దీపించుచున్నది। ఆ మహాదేవి నిత్యమాత్మ యవ్యవధియైన కళా స్వరూపిణి. లోకమంతయు కళామయముగా నుండుటకు ఆమె యనుగ్రహమే కారణము। తదుపాసకులుకళామయులు।

కళయనునది జన్మాంతర మత్కృతఫలము। ఉపాసనా లభ్యము అగునుగాని ఎరువు తెచ్చుకొనునదికాదు। ఇలవీలిచిన విన్నవనములో ఒక అవ్యక్త శాస్త్రిక కళయున్నది। ఇట్లే కోవెల కూతలో నెమలియాటలో కోకిలపిన్నేలపై యీడ్చుచు ప్రేయసిం జూచి నడకు పావురపు నడకలో విచ్చిన పూవులో వీణమీటులో ఇంతయేల మన స్వంతోషకరమగు ప్రతి పదార్థము నందును కడకు రహస్యంభావణము నందును పునః పునరుద్ధీప్తమగు కళ ప్రపంచముపై వెత్తనము చేయుచున్నది। కథయందొక కళ, గానము నందొకకళ,కథయుగానముకలిసినపుడొక కళ, నృత్యమునందు ఒక కళ వాద్యమునందు ఒక కళ, ఇట్లు కథాగాన నృత్య వాద్యసమిష్టి ప్రయోగమునందు కళా పరిపూర్ణత్వమున్నది. కనుకనే పురాణములందు ఫలప్రదమైనదిగా ప్రశంసింపబడినది।

"పురాత్రేతాయుగే కశ్చిత్ కౌశికో
రామవైద్విజః
అగాయత హరిం తంత్ర లయతాళ
సమేతితం"

పూర్వము త్రేతాయుగమునందు కౌశికుడను నొక విప్రుడు విష్ణుక్షేత్రము నందు తాళలయాసహారము హరిని గూర్చి గానమును చేసెను (లింగపురాణము) ఇట్లు గానము ఇష్టదేవతాస్తుతి పరమైనది। వ్యవహారమంతయు పాడి మాటలలో ఉన్నది గానము లౌకిక వ్యవహారపరమైనచో అది హాస్యాస్పదమై దేవతానుగహ సంపాదకము కాదు। లౌకిక మోహగానము నందు స్వరముయొక్క మహిమ లోపించును। కష్టించి బంగారు నాణెములను సంపాదించి పిటిపిటిలో బుడగలు చిందునని విహారమునకై పారవైచి పిల్లవానివలె జన్మాంతర తపోబలమున లభించిన గానము మోహాగీతికలతో లోకదుర్విషయాంకితము చేయుటకు విద్వాంసుడంగీకరించడు! లింగపురాణమునందే మార్కండేయుడు హరిశ్చంద్ర విశేషము గూర్చి పల్కి అంబరీషునితో

"తస్మాత్త్వయామహారాజ విష్ణుక్షేత్ర విశేషతః
అర్చాద్యంగానవృత్యాదివాద్యోత్సవ సమేతితం.
కర్తవ్యం విష్ణుభక్తైహి పురుషై రనిశం నృప
శ్రోతవ్యం చత్వయా నిత్యం స్తోతవ్యోసౌ హరిస్త్వయా
విష్ణుక్షేత్రే తతోవిద్వాన్ శ్రావయేత్ భక్తసంయుతః
గాయనృత్యాదికం చైవ విష్ణ్వాఖ్యాన కథాంతథా
జాతిస్మృతిం చ మేధాం చ పరమోన్నతిమేవ చ
ప్రాప్నోతి విష్ణుసాలోక్యం సత్యమే తన్నరాధిప
అన్య థా నరకంగచ్ఛేద్దాయమానోన్యదేవ హి"

(లింగపురాణం)

ఓ అంబరీషమహారాజా! హరిభక్తుల మహిమ వినియుంటివికదా! కనుక విశేషముగా విష్ణుక్షేత్రమునందు అర్చింపతగువారిలో శ్రేష్ఠుడైన హరి, నుపాసించువును గానము నృత్యము వాద్యములు ప్రయోగమును ఉత్సవ యజ్ఞక్రియలు నొనరించువును! ఓ నృపా విష్ణుభక్తులైన పురుషులనే యెల్లపుడు ఇది చేయతగినది! శ్రీహరికథలను వినుము నిత్యము స్తోత్రము చేయుము! శ్రీహరిమహిమాన్వితుడుకనుక విద్వాంసుడు శ్రీహరికథా గానమును నృత్యాదికములను తద్గుణ కీర్తనాత్మకములగు కథలను భక్తి యుక్తుడై విష్ణుక్షేత్రమునందు చేయించవలెను! దానివలన పూర్వజన్మ విశేషములు తెలియువాడగును మిక్కిలి జ్ఞాన్యత్వము చెందును! ఓ నరాధిపా! ఇది నిజముసుమా! ఈ విధమునగాక పవిత్రమైన గానవృత్య వాద్యోత్సవ ప్రక్రియములు ముఖ్యముగా గానము లోకులందు అన్ని వేల సంవత్సరములు ఇంద్రలోకమునందు ఆగాయకుడు విరాజిల్లుచుండును.

ఇట్లు గానము చేయుట భిన్న భిన్న రీతులుగా నుండుటచే పరిశీలనగా గానము చేసినను ఫలప్రదమేయగును। ఒకడు గానము చేయలేనివాడు విషయందు అనక్తి కలవాడై ఆనందమునను భజించును। ఒకొక్కడు పరమేశ్వరగుణములను స్వీయ భావములో ఉచ్చరించుచు గాని యాడి పరవశ దేహుడగును। మరొకండు తన హార్దమునందు గీతికలను పలికించుకొనుచు మనస్సును పరమేశ్వర లక్ష్యముగా నియమించును। ఇందలును కలిగి ఇష్ట దేవ భావన నందులగుటకు నొనర్చు కథాగానములో ఒకొక్కరు ఒకొక్క తమ సమర్థతనుపరించి చేయుచో పరియు నర్వజన ప్రియముగను ఫలదాయకముగ నుండుటయు పురాణము నిర్వచించుచున్నది।

జాతాదరః కృష్ణ కథాసు పుణ్యైః
కీర్తా ఇమేకేచ నృత్యశాపి
భాషా సిద్ధార్థాయ శాస్త్రవాద్యైః
శకుణ్వన్ విమ్రో భవతీతి సిద్ధిః

(భాగవతము)

(శ్రీకృష్ణ కథను కొందలు పుణ్యపురుషులు గానము చేయగా ఒకానొకడు నృత్యము చేయగా గీతిభావములు ఒకానొకని చే భాషా సిద్ధములు కాగా వాద్యములుకొందలు ప్రయోజనపరగా శ్రీకృష్ణ కథల నందు ఆదర భావము గలవాడు ముక్తుడగునుట సిద్ధమని శాస్త్రార్థము

ఇదొక విధముగా కథాగానము యొక్క రూపము। దీనినుండియే రూపక (నాటక)ములు ఉద్భవించిన వనుటకు సంశయము లేదు।

పరమేశ్వరస్తుతిదేవతలోకానందము దానివలన కలుగు అహంకార మమకార హైన్యమే జీవన్ముక్తి యని కథా శాస్త్రతాత్పర్యము। శాస్త్రము మానవుని "ఈపని చేయుము ఈ పని చేయకుము! అని బోధించి కాను తటస్థముగ"నుడును। అట్టి శాస్త్రీయ కర్మను ఆచరించుటకు తగిన జన్మాంతర సంస్కారమున్నపుడే శాస్త్ర బోధను వినుటకు మనసైనపుడు చేసి నద్విగించును। అట్టి సంస్కారము లేనంత వరకు వినుటకు కూడ పూను కొనడు। ఒకానొకడు శాస్త్ర వాక్కును వినినను తనకు కాని దని భావించి ప్రవర్తుడు కాడు। అతని కెన్నియో సంశయములను విఘ్నములను కలిగి శాస్త్రీయ ప్రవృత్తుడగుటను దూరము చేయును। కనుకనే

భక్తియోగము

"యదృచ్ఛయా మత్కథాదౌ జాతశ్రద్ధస్తుయః పుమాన్ న నిర్విణ్ణోన చాసక్తో భక్తియోగో స్యసిద్ధిదః"..

(భాగవతము)

'యదృచ్ఛయా' అను వచనమునకు 'నేనచిదాగ్యోర్దయేన' అని శ్రీధర పండితుని వ్యాఖ్యానము। ఇట్లనుటచే పరో జన్మాంతరమునందు చేసిన పుణ్య భాగ్యముచేత నన్నుగూర్చి చెప్పబడు కథలను చెప్పుటయు, వినుటయు అను పనియందు శ్రద్ధ కలిగి ఏ పురుషుడుండునో విరాగము కలుగని వాడును పంపరణమునందు మక్కువ లేనివాడును అన ఆ పురుషునకు భక్తియోగము ఫలమును చ్చునదగును.

దీనివలన భక్తియోగమునందు అధికారము వందు వాని లక్షణము చెప్పబడినది। సంపారమునందు అనిత్యత్వమును భావించి విరాగియగు వానికి విరాగమును పొందమని చెప్పనవసరము లేదు। సంసారమే తన జన్మకు పరమావధిగా పడి మునిగి లోకమును చూడని వానికి చెప్పియు ప్రయోజనము లేదు। ఇక జన్మాంతరం సంస్కార బీజము హృదయక్షేత్రమున నుండువాడు సంసార మనిత్యమని తెలిసినిదువలేకభక్తి భావము సాధ్యమగు విరాగమును పొందలేక సంధ్యస్థుడై యుండువానికి శాస్త్రవాక్కు వినిపించును। అతడు ప్రవణము కొంటకు మాటిమాటికి అభిలషించును। జాన్యమునందే విరాగము భగవత్తత్త్వ నిష్టయు ఒకానొకనికి కలిగె చేని అదియతని జన్మాంతర సంస్కార బలమేయని పేరుగ తెలుపనక్కఅలేదు।

ఎవడు ఏ సంస్కారములు కలవాడో వానిబుద్ధి తదను కూలమగు కర్మచేయుటకు ప్రవర్తుడగు। అతడు చేయు పనులు ఫలములను బట్టి అతని సంస్కారములు ఇట్టివి అని గుర్తింప వచ్చును। భగవద్దర్శనానంద భాగ్యము కలుగు సంస్కారములున్న వానిని గూర్చి

"జాతశ్రద్ధో మత్కథాసు నిర్విణ్ణో
స్వేషు కర్మసు
వేదదుఃఖాత్మకాన్ కామాన్ పరిత్యాగే
స్యనీశ్వరః

(భాగవ ము)

ఇతరములగు లౌకిక కర్మలయందు విరాగము కలిగి నన్నుగూర్చిన కథలయందు విశ్వాసము కలవాడు కోరికలను విడిచిపెట్టజాలని వాడైనను అట్టి కోరికలు దుఃఖాత్మకము లేనని తెలిసినవాడగును। భగవత్కథాశ్రవణముచే క్రమముగా సత్యానిత్యములు తెలియును కనుక భక్తిభావము కలవాడు కడకు కోర్కెలులేని వాడగు నీ భావము। కనుకనే

"తతోభజేతమాం ప్రీతా శ్రద్ధాలు
ర్దృఢనిశ్చయః"

అట్లు కథాగాన శ్రవణము చేయు పిమ్మట మిక్కిలి విశ్వాసము లిగి దృఢమైన చిత్తవృత్తి కలవాడై తప్పక నన్ను భజించును। అని భాగవతము। పరమేశ్వర వచనముగా చెప్పబడెను।

కథాగానమును శ్రవణము చేయుచున్నపుడు భగవద్గుణములు లీలా నన్నివేషములు అమానుషములను అతీంద్రియములను కనుక శ్రోతయొక్క చిత్తము అధ్యాత్మము కాదు। నిజమైన భక్తులు భగవత్కథాశ్రవణమునకు అభ్యర్థనము కలిగె నేని శ్రోత తన ప్రాణమునకే పరమ ఆపాయము సంభవించినంత బాధచెందును। అది భగవంతుని యందు గల విశ్వాసమునకు చిహ్నము। భగవన్నామమును అవిరామముగ స్మరింతురు। సంశయములు తత్క్షణ వడిగి తీర్చుకొందురు। అంతర్ఋషితో తమఇష్ట దైవమును చూచి యానందించు చుందురు। అతడే పని నొనర్చుచున్నను భగవదర్పణ బుద్ధి చేయుదురు। పొగడ్తలకు పొంగుటయు, నిందలకు క్రుంగుటయు వారిలో నుండదు। అతనికి లక్ష్యము పరమేశ్వరుడు। ఇట్టి విశ్వాసము రమించి కలుగు మహాత్మ్యమును కూడ భక్తులు పరమేశ్వరార్పణము చేసి తెలియక వారివలె సంచరింతురు। వారుండు నది దేవలోకము। వారనుభవించు నది యానందము। అతని మనస్సునందు శరీరభావము లేదు। భక్తుడు నిజముగా నిరాడంబరజీవి।

"శకుణ్వన్ సుఖదాణి ర ధాం గ
పాణే
ర్నవ్యాణి కర్మాణి చ యానిలోకే
గీతాని జామాని తదర్థి కాని
గాయన్ విలజ్జోవిచరేదసంగః

(భాగవతము)

శ్రీహరిలోకము నందవతరించెనను కథలను బట్టి ఏయే జన్మములు నెత్తెనో ఏయేపనులు నొనర్చెనో శుభప్రదములైన ఆ విశేషములను వినుచు పరమేశ్వర పదములైన నామములను స్మరించుచు తద్గుణములను గానము చేయుచు భక్తుడు సిగ్గు విడిచి చరించును। అతడు నృత్యము చేయును। అతడు జీవనిరతి నిరంతర భగవద్గుణ సంకీర్తనానంద మహాభాగ్యము, అదేభక్తునకు భోగ్యము। భక్తుడే నిజమైన విరక్తుడు। అతడు తన మహిమతో దేశమును రక్షించగలడు। పామాన్యులందరు భీరువులు। వీరు దేశమును జాగరుకులు దేశహితులందరూ నన్ను తమాపాగా దురదృష్టవంతుడివి అంటు టారు. వారికి దుఃఖ అది నిజమేననిపిస్తుంది కాక పోతే వారితో బాటు కాలేజీలో చేరిన పిల్లందరికి పట్టణంమధ్యలో నే నివేశం లాంటి రూములు దొరకడవే మిటి? నేను రూము కోసం మైలున్నర దూరంలో నున్న సంత పేటకు వెళుక్కుంటూ వెళ్ళ డమేగతి?

ఎలాగయితేనేం ఒక హోటలులో ఒక గది ఖాళీగా ఉందినాకోసం అహోటలు పాతశాలపు పూటకూళ్ల ఇంటికి జ్ఞాపకానికి తనుండి చూడటానికి బాగుండదు హోటల్ క్రింది భాగంలో ఉండే గదుల్లో దాని సొంత దారు లే ఉంటున్నారు. పై అంతస్తులో మొత్తంనాలుగు గదులున్నాయ్ అందులో ఒకటి రిసీవరులో ఉంది. మిగిలినవి మూడు ఈ మధ్యనే ఎవరో ఒకాయన గదిఖాళీ చేసి వెళ్ళిపోయాడుట! అందువల్ల ఆ గది నైనా నేను సంపాదించ గలిగాను.

నాగది పోగా మిగతా రెండింటిలో ఒక గదిలో దంపతులజంట ఉంటున్నారు. ఆయన పేరేమో సుందరయ్య, ఆనీపేరో ఆఫీసులో గుమస్తా ఉద్యోగం చేస్తున్నాడనీ అక్కడ చేరిన కొన్ని రోజులలో తెలుసుకున్నాను. మనిషి చాలాఖరీదు గానూ పొడవుగానూ ఉంటాడు చూడటానికి దుర్మార్గుడేమో అనిపిస్తుందికాని అతనాన్ని బట్టి మనిషిని అర్థం చేసుకో లేము గదా!

ఆయన చాలా మెత్తని మనస్సు గల మనిషి ఆయన గారి పతివ్రత సుబ్బమ్మ మిక్కిలి గయ్యాళిది! మాట్లాడితే పిడుగులు కురిసినట్లు ఉంటుంది ఆవిడ కంఠం.

వాకైతే ఆవిణ్ణి చూస్తే మాతృత్వం పొందే యోగం ఆవిడకు లేదేమోనని పిస్తుంది. (పాపంశపించుగాక!)

ఇకపోతే ఇంకోగదిలో మరొక దంపతులు ఉంటున్నారు. వాళ్ళుఎంతశాలాంగా అక్కడే ఉంటున్నారో తెలియదు ఆయన మగతలతో బాటు ముగ్గురు పిల్లలున్నారు మళ్ళీ ఇప్పుడు ఆమె గర్భిణి ఆవిడభర్త ఒక వర్కుషాపులో పనిచేస్తున్నాడుఇహ ఆవిడ-చచ్చమ్మ బీడీలు చుడుతుంది వాళ్ళిద్దరూ ఆర్జించే డబ్బుతో వాళ్ల సంసారాన్ని అతికష్టంపైన నెట్టుకొని పోతున్నట్టున్నది

భోజనం కోసం వేరే ఒకహోటికి వెళుక్కుంటూ వెళ్ళడం ఇష్టంలేక అహోటలులోనే వాళ్లను మెతుకులు తింటూ కాలం వెళ్ళబుచ్చడానికి నిశ్చయించుకున్నాను. నెలకుముప్పయి రూపాయలు అంత ఎక్కువ ఏమీకాదు కానిభోజనం గురించి ఒకమాట నోటిలో మెతుకులు ఎడటమే ఆలస్యం-పళ్ళూరాళ్ళూవేవో కమ్మగా మాట్లాడు కుంటాయ్-అంతే!

వాగడి ఆధునికంగా లేకపోయినా రెండువైపులా టిటీలుండటం వల్లగాలి ఎటువంటి అడ్డంకయమూలేకుండాధారాళంగా వచ్చివేస్తోంది సాయంత్రం సమయాల్లోగనక చూపాపైకి ఎక్కి నిలుచుకుంటే నాలుగు వైపులాపచ్చనివృక్షాలు చూడ ముచ్చటగా ఉంటుంది. చట్టూ ఉన్న చిట్టడవులుకనువిందుగాకనిపిస్తవి ఆకాశంలోపారాగలుగ్రక్కుతూచక్కెర ఫ్యాక్టరీ అగుపిస్తుంది.

రోజంతా బండలు పగిలేఎండలున్నా సాయంత్రం పూటల్లో చైనా ప్రాణానికిహాయిగా అనిపిస్తుంది అలలు అలలుగా పీచేచల గాలి శరీరాన్ని పులకరిస్తుంది

నానే, హితుడొకడు గుంటూరులో ఉద్యోగం వెలగబెడుతున్నాడు అప్పుడప్పుడు నెలవుల్లో వచ్చినపుడు నన్ను

కథానిక

కలుసుకొని మాటాడించి పోతుంటాడు. కొసా జిలా వారిని తెగ పొగడడం వాడికి రివాజు అక్కడివాళ్లలో నాగరికత బాగా అభివృద్ధి అయిందనీరాయలసీమలో ముఖ్యంగా మా జిల్లాలో నాగరికత అంతగా పెరుగలేదనీ కించ పరచి మాట్లాడుతుంటాడు నేను తలఊపిఊరుకుంటానా?

"బలే నాగరికత చూశావు లేవోయ్ నాగరికత! కేవలం మనిషి యొక్క వేష భాషలు మారితే సరిపోతుందా? మనిషి జాత్యాభిమానంతో బాటు మనసు కూడా మారాలి. హృదయం మునిర్మలమ్ కానిదే యెంత నాగరికత వచ్చిలేకే మాత్రం ఏం ప్రయోజనం? అని ఏమనవేదాంతం మాట్లాడి మాటిల్లను సమర్థించుకునే వాణ్ణి

ఇంతకూ ఇదంతాఎందుకుచెప్పవలసి వచ్చిందంటే ఆ సుబ్బమ్మఉందిచూశారూ చాలా చక్కగా టాయిలెట్ అవుతుంది చలాకీగా ఉంటుంది మాటలతీరుచినిమా డైలాక్స్‌లాగా ఉంటుంది, కాని ఆవిడ మనస్సు మంచిదికాదు

అచ్చమ్మ చిలువైన గాలికి రెపరెపలాడిపోయే దుస్తులు ధరింపక పోయినా ఉన్న పొదాగుడ్డల్నిఅప్పుడప్పుడూ ఉతికి వాడుకుంటుంది తన భర్తకూ పిల్లలకి టప్పటికి తొమ్మిదిన్నర చాటింది.

ఆవిడ భాష గ్రామాలలోపాడుపిల్లలు మాట్లాడేభాష వేషభాషలు మెచుకో దగినింత బాగాలేకపోవచ్చుగాని ఆవిడ మనస్సు బాగా మంచిది కారుణ్యంపొంగి పొరలే జాలిగుండె ఆవిడది

ఇంతటికి సుబ్బమ్మనూ అచ్చక్కనూ గురించి ప్రస్తావించ వలసిన అవుసరం కలగడానికి కారణం. ఆఇంటిలోని ఒక కుక్కలాంటి వీరు ఆశ్చర్యపోతారేమో

నేను ఆగదిలో చేరినప్పటి నుంచీ ఆ కుక్కను అక్కడరోజూచూస్తూ నేఉన్నాను అది అచ్చమ్మ ఇంటిది అని చెప్పారు ఆవిడ దానిని చిన్న పిల్లరిగిన వప్పుడే తెచ్చి అప్పట్నించీ పెంచుకుంటూఉందిట

ఆ కుక్క పెరిగి పెద్దదై ఈ మధ్యనే నేను అక్కడ ప్రవేశించేటప్పటికి అయి దారు పిల్లలు ఈనిఉంది పగలంతా ఆకుక్క కడుపునింపుకోవడం కోసంఊరికి వెళ్ళిపోవడం-ఈ కుక్క పిల్లలు కుయ్‌కుయ్ మంటూ అరుస్తూ రొద చెయ్యడం మొదలైంది అచ్చమ్మకూ సుబ్బమ్మకూ అంతకు ముందే పిడపట ఇప్పుడు ఈకుక్క పిల్లల పోరు ఒకటి సుబ్బమ్మ కలుకాగానే కోతి అయి ప్రతి రోజూ ఆ కుక్కను సాకుగా పెట్టుకొని అచ్చమ్మను తిట్టడం మొదలు పెట్టింది

రాత్రి ఏ ఎనిమిదింటికోగానిఆకుక్క రాదు, ఈ పిల్లలు అరవు మానవుపాపం సుబ్బమ్మకు నిద్రాభంగం అవిడపడింటికి చుట్టు పక్కలకు వినిపించేటుగురక పెడుతుంది ఆమె ఎన్ని రోజులని ఊరుకుంటుంది? కొంతశాలంఅచ్చమ్మనుచాటుగా

ఎన్.ఎన్. నాయకర్

మాటుగా తిట్టుకుంటూ వచ్చిఉంటుంది. ఈ రోజులు గడిచేటప్పటికి ఓర్పునశించి ఇహ ఆవిడ తలను చూచి ముక్కు సూటిగా ఆడిపోయడం ప్రారంభించింది అచ్చమ్మ. దాని మాటలు విన్నా వినీ వినినట్టు ఊరుకునేది.

ఒకరోజు మాశాలేజీలోఏదోడ్రామా ఉండటం వల్ల అక్కడ్నించిబయలు దేరే టప్పటికే తొమ్మిదయింది గదిచేరుకునే టప్పటికి తొమ్మిదిన్నర చాటింది.

రూములోనికి ప్రవేశించాను బయట కుక్క పిల్లలు "కుయ్‌కుయ్"మంటున్నాయ్ ఇంకా ఆకుక్క రాలేదు కబోలు ననుకున్నాను వాకు ఆరోజు ఏమిచదవ బుద్ధి వెయ్యక పోవడంవల్ల భోంచేసి వచ్చి సరాసరి పడుకున్నాను. నాదేహం అక్కడ ఉన్నాఒకపావుగంటపేపు నామనస్సుఅనేకోతిఎక్కడెక్కడనో తిరిగి వచ్చింది ఇంకా కుక్క పిల్లల అరవు వినిపిస్తూనే ఉంది.

సుబ్బమ్మ గదిలో ఉన్నట్టుంది లైటు వెలిగింది.

అమ్మోయ్, ఊరోజు ఏదో పెద్దరగడే జరగబోయేట్లున్నది అనుకున్నాను. సుబ్బమ్మగది తలుపులుదభాలుమని తెరుచుకున్నాయ్ ఏం జరుగుతుందో చూద్దాం అని నేను లైటు వేసి తలుపు తెరచి చూస్తూ కూర్చున్నాను.

కుక్కపిల్లల ఏడుపు ఎక్కువవుతూనే ఉన్నది. సరాసరిగా వెళ్ళి అచ్చమ్మ గది తలుపు ఒక్కటి బాదు బాదింది సుబ్బమ్మ. అదే దెబ్బలో అచ్చమ్మ ఏదో వెత్తిన కొండవిరిగి పడినంత గాబరా పడుతూ లేచి ఉంచాలి

"ఏమేయ్"గట్టిగాఅరచిందిసుబ్బమ్మ నిద్ర మత్తులో కళ్ళుతలుపుకుంటూ వచ్చి తలుపు తీసింది. అచ్చమ్మ. ఆవిడ సుబ్బమ్మ ఉగ్రరూపాన్ని చూసి అదిరి పడింది.

"ఏమేయ్, మమ్మల్ని ఇక్కడ ఉండమంటవా? లేచి వెళ్ళి పొమ్మంటావా?" సుబ్బమ్మ సింహంలాగర్జించింది.

అచ్చి ఇంకా నిద్రలోంచి పూర్తిగా బయటపడినట్టుంది ఏమీ మాట్లాడ లేదు, ఊరికే నిలబడింది.

"నిన్నేనే మాట్లాడిస్తూంట ఏంమనుష్యు ఒక్కరైనే వాడుగ ఇస్తున్నావామిటి? మేమంతా తేరగా ఉంటున్నామా?" మరోమారు సుబ్బమ్మ గొంతుక అనే మేమం ఘూర్ణించింది.

అప్పటికి అచ్చమ్మ నిదానంగా జవాబు చెప్పింది; "ఏం చేసేదమ్మా, ఆకుక్క ఎక్కడ పోయిందో. ఇంకా వచ్చిపావలేదు."

"నీ కుక్కను మవ్వు నీ వెత్తిమీది కెక్కించుకొని ఊరేగు. మేము వద్దనడంలేదు. కాని ఈ రాత్రిపూటల్లోనైనా మమ్ముజాపెవు కంటిమీద రెప్పవేయమంటూజాలేదు మేల్కొనే ఉండిపొమ్మంటావా?" సుబ్బమ్మ అక్కసుకక్కుతూ, బుసలుకొడుతూ, శక్తినంతాకూడగట్టుకొని పిలైనంత బిగ్గరగా అరచిమాట్లాడింది.

ఆకుక్కపిల్లల అరవు సుబ్బమ్మకు నిద్రాభంగం కలిగించింది ఉండవచ్చు గాని ఆవిడ అరవులో చుట్టుపక్కలఉన్న ఇళ్ళలోని వాళ్ళంతా మేల్కొని ఉంటారు.

అచ్చికి నోరు విప్పడానికే భయంగా ఉంది.

చివరకు సుబ్బమ్మకు నోరునొప్పియేసుట్టిందో లేక తనతో సరిగా మాట్లాడే ఉద్దేశంలేక వేదనో విజయ గర్వమేళ్లిందో ఉన్నపిల్లల్నే సరిగా పెంచలేక చస్తుంటే ఇంకా కొరతకు కుక్క ఒకటి దానిపిల్ల లొకటి అనే అర్థం గోచరించేటట్టుఅచ్చమ్మను పనగింపుగా చూసి ముఖం మూడు వంకరలు తిప్పి పక్క నకు నడుస్తున ఉమ్మేసి తన గదిలోనికి వెళ్ళిపోయింది

సుబ్బమ్మ అస్త్ర సన్యాసం చేయడంతో గాలివానా అగినట్టుంది. మంచి కాలం అనుకుని తలుపు వేసి పడుకున్నాను.

కొంచెం సేపయాక కుక్క పిల్లల రోద ఉన్నట్టుంది తగ్గిపోయింది. కుక్క వచ్చిందేమో చూద్దామని లైటు వేసి తలుపు తీశాను కుక్క రాలేదు కాని నేను చూచిన ఆ సంఘటనను నా జీవితాంతమూ మరచి పోలేను.

అచ్చమ్మ తన పాలిండ్లనుండి పాలు పిదికి గడ్డపీలికతో ఎడిపి ఒక్కొక్క కుక్క పిల్ల నోటిలోనూ పిండుతూ ఉంది! ఆకుక్క పిల్లలు తమ తమ పాత్రాలు లేచి రావడంతో అరుపులు మానుకొంటున్నాయ్' (ఆవిడ మల్లి ప్రసవించి నెలరోజులు కాస్తుందనేవిషయాన్ని చెప్పడం మరచాను)

అనతలిగదిలోంచి సుబ్బమ్మ గుర్రు వినిపించింది.

వెన్నవంటి హృదయం

కథానిక

ఎన్.ఎన్. నాయకర్

రచన చేసి, పత్రికలో ప్రచురణకోసం పంపి ఓపికతో రోజులు కావస్తుంది. అదొక అద్భుత వ్యంగ్య రచన. పాము గంటి వారి రచనలను ఆకళింపుచేసుకొని, జోనాథన్ స్విఫ్ట్ రచనలు జాగుగా బుర్రకెక్కించుకొని, స్వంతపద్ధతిలో గొప్పగా వ్రాసిన రచన.

కాపగూర్చి చెప్పాలంటే పేజీలు చాలవు ఆ రచనా ప్రచురణతో సాహితీ వీధిలో ఓమైలురాయిని సృష్టించినవాణ్ణి అవుతానన్నమాట. పైగా సంఘానికంతో ప్రయోజనం చేసినవాణ్ణి కూడా అవుతాను. జనసంస్థఅనే పేరుతో ప్రజల దగ్గర లక్షలకొలది ధనాన్ని వసూలుచేసి దాని పళ్ళులు అడబ్బును కరిమింగిన వెలగపండులాచేసి, అంకెలగారడీచేస్తున్న ఆ సంస్థపై ఆ రచన ఓ కోటాబ్రహ్మాస్త్రం ఫలితంగా సాహిత్య సంస్థలో నాకొక ప్రత్యేకస్థానం వస్తుంది. ఆ రచనప్రచురిస్తే అనంతరం నేనే చదువుకుని అమితంగా ఉత్తేజణ, ఒళ్ళు తెలియక, పోస్టుచేసే ముందర ఇంటిమంది ఇయటకు వెళ్ళా, తలుపు కొట్టుకొన్న ఫలితంగా తలకు బొప్పికట్టింది గుర్తుగా. ఇంకా తగ్గలేదు కూడా.

రెండురోజుల నుండి అస్వస్థతవల్ల ఇంటినుండి ఇయటకు వెళ్ళడం మానేశాను. బహుశా ఆ రచన మొన్న శనివారం ప్రచురణఅయివుండవచ్చు. నిన్న ఆదివారం కాబట్టి, పోస్టుఉండదు కాబట్టి శాంప్లి మెంటరీ శాపీ నాకు ఈ రోజున, అంటే సోమవారం అందవచ్చు. ప్రచురణ కానిచో కనీసం అంగీకార పత్రమన్నా సంపాదకుని వద్దనుండి రావచ్చు పోస్టుకార్డుకానికి యింకా ఓ గంట కాలముంది, ఆ రచన నాజీవిత దృక్పథాన్నే మార్చివేయనున్నది. ఒకానొక రచనతో ఒకానొక రచయిత చిరకాలం నిల్చినట్లు (తర్వాత అంతమంచిదికేయకపోయినప్పటికి) నా భవిష్యత్తుగూర్చి ఆలోచిస్తూ, గతప్రదంగా వర్ణిస్తూ ఊహాలోకంలో కుతులు వేస్తున్నాను.

* * *

"నమస్కారమండీ! 'జనసంస్థ' అనే సారీ! నేను వచ్చినట్లు అందరకు తెలియగలదు. నేను 'జనసంస్థ'లో ఒక సభ్యుణ్ణి అన్నాడు అగంతుకుడు. నా మనస్సు గతుక్కుమంది. నా వంటివైపు చేసే చూసుకున్నాను. "కాని మితభాషం వాణ్ణి" అన్నాడు మరి నమ్రతగా "చా! చా! ప్రతోపకారమై చెలసిన సంస్థలోకూడా అతిపశం, మితపశం కూడానా!"అని నా మేధస్సు ఆలోచించింది.

"మీ రచనవల్ల మొన్న పత్రిక దొరకుకుంటా పోయిందంటే నమ్మండి. మీ రచనాప్రభావం గూర్చి నేను చేసే చెప్పనక్కరలేదు. ప్రజలుకూడా మీ రచనను చదివి. గుంపులు గుంపులుగా చేరి, మీ రచనను గూర్చి, మీగూర్చి ఒకే విధంగా బ్రహ్మాండంగా వర్ణించుకొంటున్నారు."

"ఇంకా మాసంగతి, సంవత్సరం తరబడి నుండి మా సంస్థలో అతివాదులకు మితవాదులకు మధ్య చెలరేగిన ఓనమస్య మీ రచనవల్ల కల్గిన సంచలనం తీర్చనున్నది. జన చైతన్యాన్ని అడ్డుపేసుకుని, మాసాల తరబడి మూసి వేయబడిన జనసంస్థ సభను రేపు తెరవబోతున్నాం. అతివాద పక్షం విరిగిపోవడం తథ్యం. అంటే మితవాద పక్షం గెలుపన్నమాట. మితవాద పక్షంలో పలుకుబడి వున్న వాకు. అధ్యక్షుడనవి వచ్చేస్తోంది దానికి బాధ్యత మీ చలువే. కాబట్టి మిమ్ము జను పూలమాలలంకృతుణ్ణిచేసి, చంద్రునకు ఓ మూలు పోగులా మీకు ఈవెయ్యనూట పదహార్లు చదివించుకొని పోదామని వచ్చాను. అసలు మీరేవా ఆ రచయితగారన్న విషయం చెప్పనేదు." అన్నాడు ఆ మానవ వ్యక్తి.

కొంచెం వెమ్మదిగా మాట్లాడండి!

మహేష్

ఆ మాటల్లో నా మనోవిహంగం సంతోషతరంగాలలో తటపట కొట్టుకుంది. "అవును" అన్నాను మంచితిరిగితో తడుణమే నా మెడలో పూలమాల, నాచేతుల్లో ధనం వచ్చాయి. నా తలంపులు నిజమే. నేను చాలా గొప్ప రచయితను అయ్యాను. వెంటనే నా ముఖంలో గర్వరేఖలు పొసగాయి

"మరోచిన్నమనవి: రేపుమంగళవారం రాత్రి సరిగ్గా పన్నెండు గంటలకు జనసంస్థ సభజరుగబోతున్నది మితవాదుల పక్షం తరపున మిమ్ములను అర్థిస్తున్నాను తప్పనిసరిగ్గా మీరు మా సభకు వేంచేసి, మీ అమూల్య సలహాలనొసంగి అతివాదులను చితుచేయడంలో మాకు సహకరించారంటే మీమేలు రుణం మర్చిపోం. మిమ్ములను సగౌరవంగా పంపుతాం." అని అడ్రసు ఇచ్చి వెళ్ళిపోయాడు

పక్షంరోజుల్లో నా అదృష్టరేఖ ఎంత పెరిగింది. సంతోషంతో ఇంకా ఊహాలోకంలోనే విహరిస్తున్నాను రేపుతోవరం, రాత్రి 12 గంటల కోసం కష్టం మీద గడిపాను. ఇచ్చిన అడ్రసుప్రకారం 'జనసంస్థ' కార్యాలయానికి వెళ్ళాను.

సందుల్లో, మురుగుకాలువల నుండి లేస్తున్న గంధాల్ని పీల్చుతూ, కంకరరాళ్లు లేచిన రోడ్లమీద నడుచుకుంటూ అతి తొందరగా గమ్యస్థానం చేరుకున్నాను. చెప్పుల్లో రాళ్లుకూడా యిరుక్కుపోయాయి. తీరా భవనం కాళంచేసి వుంది. రహస్యవళ కాబట్టి బయ